**పల్లవి :**

బాపు బాపు కృష్ణా బాలకృష్ణా
బాపురే నీప్రతాపభాగ్యము లివివో

**చరణాలు :**

బాలుడవై రేపల్లె పాలు నీవారగించగ
పాల జలనిధి యెంత భయపడెనో
ఆలించి తొదలు మాటలాడనేరుచుకొనగ
యీలీల నసురసతులెంత భ్రమసిరో

తప్పుటడుగులు నీవు ధరమీద పెట్టగాను
తప్పక బలీంద్రుడేమి తలచినాడో
అప్పుడే దాగిలిముచ్చు లందరితో నాడగాను
చెప్పెడి వేదాలు నిన్ను చేరి యెంత నగునో

సందడి గోపికల చంకలెక్కి వున్ననాడు
చెంది నీ వురము మీది శ్రీసతి యేమనెనో
నిండుగ శ్రీవేంకటాద్రి విభుడవైయున్న నేడు
కందువైన దేవతల ఘనత యెట్టుండునో

*(26–152)*